## కల్వకుర్తిలో 100 పడకల ఆసుపత్రి పనులపై కలెక్టర్ పరిశీలన


4

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 19, మార్చి 2026 పేజీలు:4

# శిథిలావస్థకు పాఠశాల



- ప్రమాదకరంగా నాగులపల్లి ప్రాథమిక పాఠశాల
- ఇటీవల కురిసిన వర్షాలకు పెచ్చులూడిన అదనపు తరగతి గదులు
- ప్రజావాణిలో విన్నవించినా.. పట్టించుకోని అధికారులు
- విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదం



సదాశివపేట, (నేటి ఫోకస్‌న్యూస్/భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్)-మార్చి 18:

**సదాశివపేట మండలంలోని నాగులపల్లిలో** ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని నాగులపల్లి సర్పంచ్ విజయలక్ష్మి శివానందం గౌడ్ ఆరోపించారు. మంగళవారం నాడు కురిసిన వర్షానికి పాఠశాల అదనపు తరగతి గదులు పెచ్చులు ఊడడంతో పాటు మూత్రశాలలు కూలిపోయాయని ఆమె పేర్కొన్నారు. ఈ విషయమై ప్రజావాణిలో రెండు మూడు సార్లు కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నూతన అదనపు తరగతి గదులు, మూత్రశాలలు నిర్మాణంలో అధికారులు చొరవ చూపలేదని విజయలక్ష్మి గారు ఆరోపించారు. గ్రామంలో పాఠశాల అదనపు తరగతులు శిథిలావస్థలో ఉండటం వల్ల విద్యార్థులు పాఠశాలకు పంపడానికి తల్లిదండ్రులు వెనుకంజ వేస్తున్నారని వర్షం పడితే చాలు విద్యార్థుల హాజరు శాతం తగ్గుతుందని ఆమె పేర్కొన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి నాగులపల్లి గ్రామంలో పాఠశాల అదనపు తరగతి గదులు వెంటనే నిర్మాణం చేపట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# పండుగలు మతసామరస్యానికి ప్రతీకలు

**వనపర్తిలోని మక్కా మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మేఘారెడ్డి**



వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 18:

**పండగలు మతసామరస్యానికి ప్రతీకలుగా** నిలుస్తాయని, హిందూ ముస్లింలు సోదరభావంతో రంజాన్ పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషదాయకమని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని మక్కా మసీదులో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆ తర్వాత పండ్లు స్వీకరించి ఉపవాస దీక్ష విరమించిన మిగతా 2లో..







# పండుగలు మతసామరస్యానికి ప్రతీకలు

(మొదటి పేజీ తరువాయి)

ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, వనపర్తి పట్టణ కౌన్సిలర్లు, మైనార్టీ నాయకులు రహీం, ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# 6వ వార్డులో ఇఫ్తార్ విందు

- పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతా సాయినాథ్

**సదాశివపేట, (నేటి ఫోకస్‌న్యూస్/భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్)-మార్చి 18:**

సదాశివపేట పట్టణంలోని 6వ వార్డు కృష్ణానగర్ కాలనీలో బుధవారం వార్డు కౌన్సిలర్ నాగుల మానెమ్మ బీఆర్ఎస్ నాయకులు నాగుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు సోదరీమణులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఇఫ్తార్ -ఈ- దావత్ లో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్ పాల్గొని ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న ముస్లిం సోదరులకు పండ్లు- పానీయాలు అందించారు. ప్రజలంతా కులమతాలకతీతంగా పండుగ వాతావరణం లో గడపడం రంజాన్ మాసంతోనే సాధ్యమవుతుందన్నారు. పెద్దల పట్ల గౌరవం, తల్లిదండ్రులు, గురువుల పట్ల భక్తి, సమాజం పై శ్రద్ధ అల్లాహ్ చూపిన మార్గాలని చింత సాయినాథ్ పేర్కొన్నారు. 6 వ వార్డ్ కౌన్సిలర్ నాగుల మణెమ్మ,8 వ వార్డ్ కౌన్సిలర్ సోమేశ్ కుమార్ ,బీఆర్ఎస్ నాయకులు నాగుల విజయకుమార్ అనునిత్యం ప్రజల్లో ఉంటూ వారి బాగోగులను చూస్తూ వార్డు అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని చింత సాయినాథ్ తెలిపారు.

# మైనార్టీల అభ్యున్నతే లక్ష్యం

- మైనార్టీ యూత్ సెల్ అధ్యక్షుడిగా ఎం.డి మోసిన్

**కొండాపూర్, (నేటి ఫోకస్‌న్యూస్/భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్)-మార్చి 18:**

కొండాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ యూత్ సెల్ అధ్యక్షుడిగా మల్కాపూర్ గ్రామానికి చెందిన ఎం. డి మోసిన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు వై. ప్రభు మాట్లాడుతూ మైనార్టీల హక్కులు, అభివృద్ధి కోసం కృషి చేసే నాయకత్వం అవసరమని, ఆ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తారనే నమ్మకంతో మోసిన్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు. నూతన అధ్యక్షుడు ఎం.డి మోసిన్ మాటాడుతూ ముస్లిం సహా అన్ని మైనార్టీ వర్గాల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం పోరాడుతానని, యువతను ఏకతాటిపైకి తీసుకువచ్చి మైనార్టీల అభ్యున్నతికి పనిచేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సర్పంచ్ అనిల్, ఉప సర్పంచ్ ప్రవీణ్, సొసైటీ మాజీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్ గౌడ్, నరసింహారెడ్డి, తోగార్పల్లి సర్పంచ్ ప్రశాంత్, డైరెక్టర్ రమేష్, దొబ్బకుంట ఉపసర్పంచ్, వార్డు మెంబరు గ్రామ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు. పార్టీ నాయకులు మోహన్ రాజాగౌడ్, పాషా, సమీర్, ఆరిఫ్, అస్లాం పాల్గొన్నారు.



# హలీం హౌస్‌లో రుచులు ఆస్వాదించిన నిరంజన్ రెడ్డి

- హలీం ప్రియులతో ఆత్మీయ పలకరింపులు

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 18:**

రంజాన్ పండగను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హలీం హౌస్ లలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి రుచులను ఆస్వాదించారు. నిరంజన్ రెడ్డికి చెందిన కొందరు ఆత్మీయులు తమ హలీం హౌస్ లను సందర్శించాలని ఆహ్వానించగా బుధవారం ఆయన వాటిని సందర్శించి హలీం ప్రియులతో ఆత్మీయ పలకరింపులు చేస్తూ సెల్ఫీలకు ప్రాధాన్యం కల్పించారు. ప్రతి హలీం హౌస్ ను కలియ తిరుగుతూ ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హలీం హౌస్ యజమానులు నిరంజన్ రెడ్డికి ఘన స్వాగతం పలికి ముస్లిం సాంప్రదాయ దుస్తులతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వాకిటి శ్రీధర్ నందిమల్ల అశోక్ శ్రీకర్ గౌడ్ ప్రేమ్ నాథ్ రెడ్డి జోహెబ్ హుస్సేన్ చిట్యాల రాము సమద్ ఖాదర్ జహంగీర్ ఇమ్రాన్ ఫజల్ తదితరులు




# మునిసిపల్ అధికారుల ఉదాసీనతపై ఎమ్మెల్యే గరం గరం

**-పనిచేయాలంటే ఉండండి.. లేదంటే సెలవు పెట్టి వెళ్ళండి.**

**-వేసవిలో తాగునీటికి ఇబ్బందులు రావద్దు**

**-మునిసిపల్, విద్యుత్, మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష చేసిన ఎమ్మెల్యే.**



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

మునిసిపల్ అధికారుల ఉదాసీనతపై ఎమ్మెల్యే మేఘారెడ్డి గరం గరం అయ్యారు. వేసవి సమీపించి వనపర్తిలో మంచినీటి ఇబ్బందులు ఎదురవుతున్నా అధికారులు పట్టనట్లు ఉండడం సరికాదన్నారు. బుధవారం మున్సిపల్ సమావేశ మందిరంలో చైర్మన్ మాధవి అధ్యక్షతన కౌన్సిలర్లు, మున్సిపల్, విద్యుత్, మిషన్ భగీరథ అధికారులతో కలిసి సమీక్ష చేశారు. రామన్ పాడు, ఎర్రగట్టు, కానాయపల్లి, గుంపుగట్టు ల నుంచి సరఫరా అయ్యే నీటి వినియోగంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పలుచోట్ల అధికారుల నిర్లక్ష్యం వల్ల చిన్న చిన్న సమస్యలు కూడా పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామన్ పాడు తాగునీటి సరఫరా, మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలకు సంబంధించి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ పరమైన సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించాలని ఎలక్ట్రిసిటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుపతయ్య ను ఆదేశించారు. మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికి చేరేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను ఆదేశిం చారు. తాగునీటి సరఫరాకు నియమించిన 74 మంది ఉద్యోగస్తులను ఇతర పనులకు మాన్పించి తాగునీటికే పని చేయించాలని సూచించారు. వారం రోజుల్లో తాగు నీటి సమస్యలన్నీ పరిష్కారం కావాలని లేకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# విద్యాశాఖ ఆర్జెడి సోమిరెడ్డికి ఘన సన్మానం

**-ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు జి. శ్రీనివాసరెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

విద్యా శాఖకు చెందిన ఆర్జెడి సోమిరెడ్డి బుధవారం వనపర్తికి వచ్చారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం తరపున ఆయనకు ఘన స్వాగతం పలికినట్లు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు గంగసాని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఆర్జెడి సోమిరెడ్డితో పాటు డీఈవో అబ్దుల్ ఘని కి శాలువాలతో ఘనంగా సన్మానించినట్లు ఆయన తెలిపారు. అనంతరం హెడ్మాస్టర్లు, ఎంఈఓ లకు సంబంధించిన ఎఫ్ఎసి అలవెన్స్ ల ఉత్తర్వులు ఎప్పటికప్పుడు త్వరగా జారీ చేయాలని కొత్తగా ఏర్పడిన మండలాల ఎంఆర్సిల నందు టాటా ఎంట్రీ ఆపరేటర్ అలాగే ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్స్ ను నియమించాలని వినతిపత్రం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానోపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బాణం విష్ణు, విశ్రాంత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా గిఫ్ట్

మెదక్ జిల్లా ఫోకస్ న్యూస్ ప్రతినిధి.
సంగి. నర్సింలు.

మెదక్ జిల్లా రేగోడు మండల కేంద్రంలోని రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా అందించడం జరిగింది. ఈ రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షురాలు పర్వీన్ చోటు బాయ్, మాజీ ఎంపీటీసీ మన్నే నరేందర్, ఉప సర్పంచ్ మల్లికార్జున్, ఏఎంసి డైరెక్టర్ పజిల్, తో పాటు శ్రీధర్ గుప్తా, అమిదోద్దీన్, వెన్నెల రాజు తదితరులు పంపిణీ చేశారు

# పోలీస్ క్రికెట్ జట్టుకు జర్కిన్స్ వితరణ

**-జర్కిన్స్ దాత అహ్మద్ ను సన్మానించిన ఎస్పీ సునీత రెడ్డి**



వనపర్తి మార్చి 18 (మనం ప్రతినిధి)

వనపర్తి పట్టణానికి చెందిన సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు, పవర్ గ్రిడ్ విశ్రాంత సెంట్రల్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ మేనేజర్ అహ్మద్ బిన్ మహమ్మద్ జిల్లా పోలీసు క్రికెట్ జట్టుకు జర్కిన్స్ వితరణ చేశారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ సునీతారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పోలీస్ క్రికెట్ క్రీడాకారులకు టీ షర్ట్స్, క్యాప్స్ తదితర క్రికెట్ కిట్టును అందజేశారు. అనంతరం ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ సమాజం నుండి పోలీసులకు లభిస్తున్న మద్దతుకు అహ్మద్ చేసిన సాయమే నిదర్శనం అన్నారు. పోలీసులు కేవలం విధుల్లోనే కాకుండా క్రీడల్లో కూడా ప్రతిభ కనబరచడం అభినందనీయమని అన్నారు. అనంతరం అహ్మద్ బిన్ మహమ్మద్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో సాయుధ దళాల అదనపు ఎస్పి వీరారెడ్డి, సీఐ రత్నం, సిసిఎస్ సిఐ అశోక్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో పరాభవ నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

**-వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 28 మందికి ఉగాది పురస్కారాలు అందజేత**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్





వనపర్తి బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం పరాభవ నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరించి వివిధ రంగాల్లో ప్రతిభ చాటిన 28 మందికి ఉగాది పురస్కారాలు ప్రధానం చేసినట్లు బ్రాహ్మణ పరిషత్ సభ్యులు తెలిపారు. పట్టణంలోని పానుగంటి శారదమ్మ బ్రాహ్మణ సంస్కార భవన్ లో జిల్లా అధ్యక్షులు గోపి స్వామి ఆధ్వర్యంలో రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు మాజీ డైరెక్టర్ జోషి గోపాల శర్మ, పంచాంగ కర్త మనోహర శర్మ సిద్ధాంతి, ధీరజ్ శర్మ, పల్లా సాయి కుమార్ శర్మ, వరప్రసాదరావు, పత్రి సుధాకర్ శర్మ, భక్షి శ్రీధర్ రావులతోపాటు బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు. అనంతరం ప్రముఖ పంచాంగ కర్తలు మాట్లాడుతూ ఈ ఏడాది పరాభవ నామ నూతన సంవత్సరం లోకానికి మంచి చేస్తుందని అభివృద్ధి పథంలో రాష్ట్రం ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ మద్దాలి వెంకటేశ్వరరావు, రామేశ్వర శర్మ, శేషాచార్యులు, నీరజాదేవి, రమాకాంత్, గాయత్రి, సౌమిత్రి రామాచార్యులు, అయ్యలూరి రఘునాథాచార్యులు, రామ్ కిషన్ రావు, పత్రి సుధాకర్ శర్మ, రాఘవన్, శ్రీనివాస శర్మ, అచ్యుత రామారావు, తాటిపర్తి మోహన్ రావు, నాయకంటి నరసింహ శర్మ, గీసుకొండ శ్రీనివాస శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, శ్రీనివాసచారి, వెంకటేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మహిళలకు "రంజాన్ ఈద్ తోఫా"

మెదక్ జిల్లా ఫోకస్ న్యూస్ ప్రతినిధి.
సంగీ.నరసింహులు



మెదక్ జిల్లాలోని టేక్మాల్ మండలంలో నిమ్మ రమేష్ ఆధ్వర్యంలో ముస్లిం మహిళలకు "రంజాన్ ఈద్ తోపా"అందించడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో మణి కిషన్, మాజార్, వీళ్లకు సమక్షంలో మరియు ఏలకుర్తి గ్రామ సర్పంచ్ దేవప్రసాద్, ఉప సర్పంచ్ వాని నవీన్, తో పాటు గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చేతుల మీదుగా పంపిణీ అందజేశారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 18



సదాశివపేట పట్టణ సమీపంలోని మద్దికుంట గ్రామంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని స్థానిక ముస్లిం సోదరులు చాంద్ పాశ నివాసంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ, రంజాన్ నెలలో ఉపవాస దీక్షలు ఆచరించడం ద్వారా మనస్సు శుద్ధి, సహన భావం పెరుగుతాయని అన్నారు. అన్ని మతాల మధ్య సౌహార్దం, సోదరభావం పెంపొందించుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం పెద్దలు, యువకులతో ఆయన స్నేహపూర్వకంగా మాట్లాడి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ చాంద్ పాష, సుల్తాన్ అహ్మమ్మద్, హజరత్ ఖాజా సయ్యద్ ముక్తార్ హుస్సేన్, ఎండీ దస్తగిరి, అనిల్, గుణాకర్, సోమ శంకర్, సైబానాఅలి, ఎండీ బాబా, ముగ్దమ్ పటేల్, అజీమ్, సికిందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో 100 పడకల ఆసుపత్రి పనులపై కలెక్టర్ పరిశీలన

### నాణ్యతతో, గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు

### షెడ్యూల్డ్ కులాలకు 36 షాపింగ్ కాంప్లెక్స్‌ల కేటాయింపు

### కల్వకుర్తిలో అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష,

### నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ మార్చి 18:**

కల్వకుర్తి పట్టణంలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను బుధవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిర్మాణ స్థలాన్ని సందర్శించి, ఇప్పటివరకు పూర్తైన పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి రాజీ పడకుండా నిర్మాణాన్ని కొనసాగించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, అవసరమైన వనరులు సమకూర్చి నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించేందుకు ఈ ఆసుపత్రి కీలకమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో షెడ్యూల్డ్ కులాలకు కేటాయించాల్సిన 36 షాపింగ్ కాంప్లెక్స్‌లను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటికే విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం డ్రా విధానంలో షాపుల కేటాయింపు ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, సంబంధిత శాఖల అధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.



## 19వ వార్డులో మంచినీటి సమస్యను పరిష్కరించండి

### -మునిసిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేసిన కౌన్సిలర్ మురళి సాగర్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి జిల్లా కేంద్రంలోని 19వ వార్డులో గత వారం రోజులుగా మంచినీటి సమస్య నెలకొందని వెంటనే పరిష్కారం చూపాలని కౌన్సిలర్ మురళి సాగర్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు కు విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది ఉగాది, రంజాన్ పండుగలు ఏకకాలంలో రావడం వల్ల మంచినీటి వాడకం అధికంగా ఉంటుందని దానిని దృష్టిలో ఉంచుకొని లీకేజీలు, విద్యుత్ సమస్యలు లేకుండా తమ కాలనీలో నిరంతరం మంచినీటి పంపిణీని చేపట్టాలని వినతిపత్రం అందజేశారు.

## ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా అందజేత

### -మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్

**మీర్ పేట్ నేటి ఫోకస్ న్యూస్:**





మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి సూచన మేరకు జిహెచ్ఎంసి 60వ డివిజన్ లో ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా అందజేసినట్లు మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు. కరోనాకాలం నుంచి నేటి వరకు ముస్లిం మహిళలకు తన సతీమణి జిల్లెలగూడ మాజీ ఎంపీటీసీ ఎనుగుల అనితతో కలిసి ఆరు పర్యాయాలు అనంతరం ఏడవ యేట తమ సొంత ఖర్చులతో రంజాన్ తోఫా అందజేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం జిహెచ్ఎంసి బడంగ్పేట్ సర్కిల్ లోని వివిధ డివిజన్ ల మాజీ కార్పొరేటర్లు దోమలపల్లి ధనలక్ష్మి రాజ్ కుమార్, గడ్డమీది రేఖ లక్ష్మణ్ ముదిరాజ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ రజాక్, మాజీ ఆలయ డైరెక్టర్లు మేకల యాదగిరి, సుర్వి లతా శేఖర్ గౌడ్, కాంటెస్టెంట్ కార్పొరేటర్లు అబ్బన మోని గోపి యాదవ్, బొమ్మ కంటి దయానంద్ ముదిరాజ్, కాంటెస్టెడ్ ఎంపీటీసీ కర్రి వెంకటేష్ కురుమ, రాష్ట్ర సాధన గౌరవ ఉద్యమకారులు ఐతరాజు వెంకటేష్, మహిళా నాయకురాలు నిర్మల, బిందు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ కిట్ల పంపిణి

**నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 18**



సదాశివపేట పట్టణంలోని 1వ వార్డులో కౌన్సిలర్ ఫణి కృష్ణ ఆధ్వర్యంలో రంజాన్ కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేద మరియు అవసరమైన ముస్లిం కుటుంబాలకు రంజాన్ నెల సందర్భంగా అవసరమైన నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఫణి కృష్ణ మాట్లాడుతూ, రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా పేదలకు సహాయం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సహకారం అందించి అవసరమైన వారికి తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం నాయకులు 24 వ వార్డ్ కౌన్సిలర్ ఖలీం పటేల్, అక్బర్ హుస్సేన్, మాక్సూద్, దిడిగి నగేష్,పెద్దా గౌడ్, దనంజయ్ గౌడ్, పాలనేత్ర, శంకర్ గౌడ్, సయ్యద్ చోటు, మరియు 1 వ వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సదాశివపేటలో ఘనంగా ఇఫ్తార్ విందు





**నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 18**

సదాశివపేట పట్టణం, మంగళవారం పట్టణంలోని పిట్టలకేరి ప్రాంతంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రంజాన్ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం పవిత్రత, నియమ నిష్టలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు ఆచరించి ఆత్మశుద్ధి, సామాజిక సౌహార్దతను పెంపొందించుకోవడం ముస్లింల గొప్ప సంప్రదాయమని తెలిపారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని బలోపేతం చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంజమ్మ సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన్న, కౌన్సిలర్లు వాజిద్, సజ్జి, ఖలీమ్ ఖురేషి , దుబాయ్ వాజిద్, ఇఫ్తార్ విందు నిర్వాహకులు వసీం, మైనార్టీ అధ్యక్షుడు చోటు బాయ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సాబేర్ సర్పంచులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సామరస్య వాతావరణంలో నిర్వహించబడింది.



## మిలగిరి పేట సర్పంచ్ షాబుద్దీన్ జిమ్ ఓపెనింగ్ సెంటర్ ప్రారంభం

**నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 18**



సదాశివపేట మండలంలోని మిలగిరిపేట్ సర్పంచ్ షాబుద్దీన్ ఆరూరు లో జిమ్ ఓపెనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మెలిగిరి పేట గ్రామ సర్పంచ్ షాబుద్దీన్ మాట్లాడుతూ యువత ఫిట్నెస్ లో ఉండాలంటే జిమ్ తప్పనిసరిగా చేయాలన్నారు. జిమ్ చేయడం ద్వారా శరీరంలోని భాగాలన్నీ ఫిట్టుగా ఏర్పడతాయన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్ లు మధు లావణ్య, ముగ్ధం పటేల్, అనిత శ్రీనివాస్, కొంశట్ పల్లి రఫీ, శివానంద్ గౌడ్, మల్లేశం మిలిగిరి పేట్, ఆరూరు గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.